## ఇండియన్ పాలిటీ

### భారత రాజ్యాంగ పరిషత్ - రాజ్యాంగం



### భారత రాజ్యాంగానికి ఆధారాలు

భారత రాజ్యాంగ రూపకల్పనకు ఉన్న ఆధారాలను 2 రకాలుగా విభజించవచ్చు.

అవి: 1) స్వదేశీ ఆధారాలు 2) విదేశీ ఆధారాలు

1. **స్వదేశీ ఆధారాలు:** భారతదేశంలో అనాదిగా ఉన్న స్థానిక స్వపరిపాలన, నెహ్రూ రిపోర్టు, భారత జాతీయ కాంగ్రెస్ తీర్మానాలు, గాంధీజీ ఆదర్శాలు, రాజ్యాంగ నిర్మాతల వినూత్న ఆలోచనలు మొదలైనవి.
2. **విదేశీ ఆధారాలు:** ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాల్లోని విశిష్ట లక్షణాల ఆధారంగా స్వీకరించినవి. అవి:

- **అమెరికా రాజ్యాంగం:** లిఖిత రాజ్యాంగం, ప్రాథమిక హక్కులు, సమాఖ్య విధానం, రాజ్యాంగ ఆధిక్యత, రాష్ట్రపతి ఎన్నిక, మహాభియోగ తీర్మానం, ఉపరాష్ట్రపతి పదవి, ఉపరాష్ట్రపతి పదవీరీత్యా రాజ్యసభ ఛైర్మన్‌గా వ్యవహరించడం, రాజ్యాంగ సవరణలో రాష్ట్రాలకు భాగస్వామ్యం, స్వతంత్ర న్యాయవ్యవస్థ, న్యాయసమీక్ష, న్యాయమూర్తుల తొలగింపు, ప్రవేశికలోని 'భారతీయులమైన మేము' అనే వాక్యం.
- **ఆస్ట్రేలియా రాజ్యాంగం:** ఉమ్మడి జాబితా, ఉభయసభల సంయుక్త సమావేశం (పార్లమెంట్), వర్తక వాణిజ్యాలు, అంతర్రాష్ట్ర రవాణా, పార్లమెంట్ ప్రత్యేక హక్కులు.
- **ఇంగ్లండ్ రాజ్యాంగం:** పార్లమెంటరీ సంప్రదాయాలు, కేబినెట్ ప్రభుత్వం, శాసన - కార్యనిర్వాహక శాఖల మధ్య సంబంధం, నామమాత్ర కార్యనిర్వాహక అధిపతి, శాసన నిర్మాణ ప్రక్రియ, స్పీకర్, డిప్యూటీ స్పీకర్, ద్విసభా విధానం, అటార్నీ జనరల్, ఏకీకృత న్యాయవ్యవస్థ, సమన్యాయ పాలన, రిట్లు, ఎన్నికల వ్యవస్థ, ఏక పౌరసత్వం, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) మొదలైనవి.
- **ఐర్లాండ్ రాజ్యాంగం:** ప్రవేశిక, ఆదేశసూత్రాలు, రాష్ట్రపతి ఎన్నిక విధానం, వివిధ రంగాల్లో ప్రసిద్ధి చెందిన 12 మంది సభ్యులను రాజ్యసభకు నియమించడం, నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతి.
- **కెనడా రాజ్యాంగం:** కేంద్ర - రాష్ట్ర సంబంధాలు, అవశిష్ట అంశాలు (3 జాబితాల్లో లేనివి) కేంద్రానికి ఉండటం, భారతదేశాన్ని 'యూనియన్ ఆఫ్ స్టేట్స్' అని వర్ణించడం, బలమైన కేంద్రానికి ఉన్న సమాఖ్య వ్యవస్థ, గవర్నర్ల నియామకం, రాష్ట్రపతి సుప్రీంకోర్టు సలహాను కోరడం, సుప్రీంకోర్టు సలహా రూపక పరిధి మొదలైనవి.
- **జర్మనీ రాజ్యాంగం:** అత్యవసర పరిస్థితుల్లో రాష్ట్రపతికి ప్రాథమిక హక్కులను రద్దు చేయగల అధికారం, జాతీయ అత్యవసర పరిస్థితి.
- **జపాన్ రాజ్యాంగం:** జీవించే హక్కు, చట్టం నిర్దేశించిన పద్ధతి.
- **దక్షిణాఫ్రికా రాజ్యాంగం:** రాజ్యాంగ సవరణ విధానం (నిబంధన 368), రాజ్యసభ సభ్యుల ఎన్నిక విధానం.
- **ఫ్రాన్స్ రాజ్యాంగం:** రిపబ్లిక్ లేదా గణతంత్ర విధానం, ప్రవేశికలో స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, తాత్కాలిక సభాధ్యక్షుల నియామకం (సీనియర్ సభ్యుడు అధ్యక్షత వహించడం).
- **రష్యా రాజ్యాంగం:** ప్రాథమిక విధులు, ఆదేశ సూత్రాల్లోని సామ్యవాద అంశాలు, సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయం.
- **భారత ప్రభుత్వ చట్టం 1935:** బ్రిటిష్ - ఇండియా పాలన కోసం బ్రిటిష్ పార్లమెంట్ రూపొందించిన భారత ప్రభుత్వ చట్టం 1935 భారత రాజ్యాంగ నిర్మాణానికి అత్యంత ముఖ్యమైన ఆధారం. ఉదాహరణకు సమాఖ్య వ్యవస్థ, రాష్ట్రపతి పాలన, గవర్నర్లకు విచక్షణాధికారాలు మొదలైనవి.

### భారత రాజ్యాంగం మౌలిక లక్షణాలు

★ భారత రాజ్యాంగం ప్రపంచ రాజ్యాంగాలు అన్నింటిలోకెల్లా సుదీర్ఘ లిఖిత రాజ్యాంగం. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చేనాటికి (1950 జనవరి 26) 395 నిబంధనలు, 8 షెడ్యూళ్లు, 22 భాగాలు ఉన్నాయి (అమెరికా రాజ్యాంగం - 7 నిబంధనలు, ఆస్ట్రేలియా రాజ్యాంగం - 128 నిబంధనలు, కెనడా రాజ్యాంగం - 147 నిబంధనలు). నేడు 445 నిబంధనలు, 12 షెడ్యూళ్లు, 24 భాగాలు ఉన్నాయి. వాస్తవానికి షెడ్యూళ్ల క్రమసంఖ్య మాత్రమే 8 – 12 వరకు పెరిగింది; నిబంధనలు, భాగాల క్రమసంఖ్య మారలేదు. కేవలం నిబంధనల క్రమసంఖ్యకు అదనంగా a, b, c.. క్రమంలో అదనపు నిబంధనలు, భాగాలు చేరాయి.

★ భారత రాజ్యాంగాన్ని స్వరూపంలో సమాఖ్య వ్యవస్థగాను, స్వభావంలో ఏక కేంద్ర రాజ్యవ్యవస్థగాను తీర్చిదిద్దారు.

★ స్వతంత్ర, ఏకీకృత, నిష్పక్షపాత, న్యాయ సమీక్షాధికారం కలిగిన న్యాయవ్యవస్థ.

★ ప్రజలకు అత్యంత రక్షణ కలిగిన ప్రాథమిక హక్కులు.

★ ప్రజలకు ప్రాథమిక విధులు, ప్రభుత్వాలకు ఆదేశసూత్రాలు మార్గదర్శకం.

★ పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, రిపబ్లిక్ వ్యవస్థ (దేశాధ్యక్షుడు ఎన్నిక కావడం).

★ దృఢ, అదృఢ రాజ్యాంగాల సమ్మేళనం.

★ దేశ సమైక్యత దృష్ట్యా 'ఏక పౌరసత్వ' కల్పన.

★ స్థానిక ప్రభుత్వాలకు రాజ్యాంగ హోదా.

★ సార్వజనీన వయోజన ఓటు హక్కు మొదలైనవి.

---

★ జవహర్‌లాల్ నెహ్రూ రాజ్యాంగ పరిషత్‌లో ప్రవేశపెట్టిన లక్ష్యాల తీర్మానం ఎప్పుడు ఆమోదం పొందింది? **జవాబు: డి**

ఎ) 1946 డిసెంబరు 9　　బి) 1946 డిసెంబరు 11
సి) 1947 జనవరి 26　　డి) 1947 జనవరి 22

★ 1946 డిసెంబరు 13 న రాజ్యాంగ పరిషత్ ఉపాధ్యక్షుడిగా ఎవరు ఎన్నికయ్యారు? **జవాబు: సి**

ఎ) కె.ఎం. మున్షీ　　బి) ఫ్రాంక్ ఆంథోని
సి) హెచ్.సి. ముఖర్జీ　　డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

★ కిందివాటిలో రాజ్యాంగ పరిషత్ సమావేశాల చివరి రోజు ఏ గేయాన్ని/ గేయాలను పాడారు? **జవాబు: డి**

ఎ) వందేమాతరం　బి) జనగణమన　సి) సారే జహాఁసే అచ్చా　డి) ఎ, బి సరైనవి

# భారత రాజ్యాంగానికి స్వదేశీ ఆధారాలు..?

## మాదిరి ప్రశ్నలు

1. కిందివారిలో భారత రాజ్యాంగ పరిషత్‌లో సభ్యులు కాని వారెవరు?
ఎ) గాంధీజీ　బి) మహ్మద్ అలీజిన్నా
సి) సుభాష్ చంద్రబోస్　డి) ఎ, బి, సి సరైనవి

2. 1947 నుంచి 1950 వరకు ఏ చట్టం రాజ్యాంగంలా పనిచేసింది?
ఎ) భారత స్వాతంత్ర్య చట్టం 1947
బి) భారత ప్రభుత్వ చట్టం 1935
సి) భారత రాజ్యాంగం 1946
డి) ఏదీకాదు

3. భారత రాజ్యాంగ పరిషత్‌లో ప్రాతినిధ్యం పొందిన చీఫ్ కమిషనర్ పాలిత రాష్ట్రాలేవి?
ఎ) కూర్గ్　బి) ఢిల్లీ
సి) అజ్మీర్ - మేర్వార్　డి) ఎ, బి, సి సరైనవి

4. భారత రాజ్యాంగ పరిషత్ ఏ రోజు నుంచి సార్వభౌమాధికార సంస్థగా, తాత్కాలిక పార్లమెంటుగా పనిచేసింది?
ఎ) 1947 ఆగస్టు 15　బి) 1950 జనవరి 26
సి) 1946 డిసెంబరు 9　డి) 1949 నవంబరు 26

5. భారతదేశ స్వాతంత్ర్యానంతరం తిరిగి ఎన్నికలు జరిగి రాజ్యాంగ పరిషత్‌లో ప్రాతినిధ్యం పొందిన రాష్ట్రాలు ఏవి?
ఎ) తూర్పు పంజాబ్　బి) పశ్చిమ బెంగాల్
సి) బంగ్లాదేశ్　డి) ఎ, బి, సి సరైనవి

6. రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఎప్పుడు ఏర్పడింది?
ఎ) 1946 డిసెంబరు 9　బి) 1947 ఆగస్టు 15
సి) 1947 ఆగస్టు 29　డి) 1949 నవంబరు 26

7. ఆంగ్లో - ఇండియన్లకు రాజ్యాంగ పరిషత్‌లో ఎవరు ప్రాతినిధ్యం వహించారు?
ఎ) ఫ్రాంక్ ఆంథోని　బి) హెచ్.సి. ముఖర్జీ
సి) దాదాభాయ్ నౌరోజీ　డి) సి.ఎఫ్. ఆండ్రూస్

8. కిందివారిలో రాజ్యాంగ పరిషత్ తాత్కాలిక అధ్యక్షుడిగా పనిచేసిన వారెవరు?
ఎ) ఆచార్య కృపలానీ　బి) సచ్చిదానంద సిన్హా
సి) హెచ్.సి. ముఖర్జీ　డి) ఫ్రాంక్ ఆంథోని

9. కేబినెట్ మిషన్ (లేదా) మంత్రిత్రయ రాయబారానికి ఛైర్మన్ ఎవరు?
ఎ) ఎ.వి. అలెగ్జాండర్　బి) సర్ స్టాఫర్డ్ క్రిప్స్
సి) పెథిక్ లారెన్స్　డి) లిన్‌లిత్‌గో

10. భారత రాజ్యాంగ ప్రవేశికలో ఏ తేదీ నమోదైంది?
ఎ) 1947 ఆగస్టు 15　బి) 1950 జనవరి 26
సి) 1946 డిసెంబరు 9　డి) 1949 నవంబరు 26

11. రాజ్యాంగ పరిషత్‌లో అత్యధిక ప్రాతినిధ్యం పొందిన బ్రిటిష్ - ఇండియా ప్రావిన్స్ లేదా రాష్ట్రం ఏది?
ఎ) యునైటెడ్ ప్రావిన్సులు　బి) మద్రాసు
సి) బిహార్　డి) బాంబే

12. రాజ్యాంగ పరిషత్‌లో 1947 డిసెంబరు నాటికి అత్యధిక ప్రాతినిధ్యం పొందిన స్వదేశీ సంస్థానమేది?
ఎ) మైసూర్　బి) ట్రావెన్‌కోర్
సి) గ్వాలియర్　డి) బరోడా

13. రాజ్యాంగ ముసాయిదా రచనా కమిటీలో డి.పి. ఖైతాన్ మరణించగా, ఆయన స్థానంలో ఎవరిని నియమించారు?
ఎ) డాక్టర్ కె.ఎం. మున్షీ　బి) టి.టి. కృష్ణమాచారి
సి) ఎన్. మాధవరావు　డి) బి.ఎల్. మిత్తర్

14. కిందివాటిలో అమెరికా రాజ్యాంగం నుంచి స్వీకరించని అంశమేది?
ఎ) న్యాయ సమీక్ష　బి) స్వతంత్ర న్యాయవ్యవస్థ
సి) ఏకీకృత న్యాయవ్యవస్థ
డి) న్యాయమూర్తుల తొలగింపు విధానం

15. 2015 నుంచి ఏ రోజును రాజ్యాంగ దినోత్సవంగా నిర్వహిస్తున్నారు?
ఎ) జనవరి 26　బి) డిసెంబరు 9
సి) ఆగస్టు 15　డి) నవంబరు 26

16. రాజ్యాంగ పరిషత్ ఏర్పాటు చేసిన కమిటీల్లో అతిపెద్దది ఏది?
ఎ) సలహా సంఘం లేదా అడ్వయిజరీ కమిటీ
బి) స్టీరింగ్ కమిటీ　సి) క్రెడెన్షియల్ కమిటీ
డి) కేంద్ర ప్రభుత్వ అధికార కమిటీ

17. రాజ్యాంగ పరిషత్‌కు ఏ సంవత్సరంలో ఎన్నికలు జరిగాయి?
ఎ) 1947　బి) 1946　సి) 1949　డి) 1950

### జవాబులు

| | | | | |
|---|---|---|---|---|
| 1–డి | 5–డి | 9–సి | 13–బి | 17–బి. |
| 2–బి | 6–సి | 10–డి | 14–సి | |
| 3–డి | 7–ఎ | 11–ఎ | 15–డి | |
| 4–ఎ | 8–బి | 12–ఎ | 16–ఎ | |